## కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం



బేతోలులో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17: సీఎం కేసీఆర్ పాలనలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని, ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ బేతోలు గ్రామ కార్యదర్శి షేక్ ఖాదర్ బాబా అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రతి కాలనీకి సీసీ రోడ్లు వేయించారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని, కారు గుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు యూసుఫ్, జావిద్, ఫిరోజ్, ఇమ్రాన్, ఆఫ్రిద్, యాకూబ్, ఖాజా, జానీ, రఫీ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడి క్రీడలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ డేవిడ్**

మహబూబాబాద్, నవంబర్ 17: యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సత్తా చాటాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్వీప్ ప్రచారంలో యువతను ఉత్తేజపరిచేందుకు క్రీడలు నిర్వహించారు. యువత పాల్గొనడంతో అదనపు కలెక్టర్ సైతం కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో.. అంతకంటే ఎక్కువ ప్రాధాన్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమాజ చైతన్యానికి, నవ సమాజ పునర్నిర్మాణం కోసం ఓటు హక్కును వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికీ వివరించి 100శాతం ఓటు హక్కు వినియోగించుకునేలా యువత బాధ్యత తీసుకోవాలన్నారు. యువతతో ప్రజాస్వామ్యం విలువను కాపాడతామని, నిస్వార్థంగా ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యులం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్‌కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు**



మహబూబాబాద్: 19వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్

మహబూబాబాద్, నవంబర్ 17: మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి, బానోత్ శంకర్‌నాయక్‌కే తమ మద్దతు అని, కలిసి కట్టుగా గెలిపించుకుందామని మున్సిపాలిటీ పరిధి 19,33 వార్డు ప్రజలు పేర్కొన్నారు. శుక్రవారం ఆయా వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి గడప గడపకూ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మానుకోటను బంగారు కోటగా మార్చి, ఇక్కడి ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటూ సేవ చేశారని, అది దృష్టిలో పెట్టుకున్న ప్రజలు శంకర్‌నాయక్ మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామంటున్నారని తెలిపారు. శంకర్‌నాయక్ గెలిచే వరకు మేము సైతం అంటూ కార్యకర్తలు, నాయకులు నడుం బిగించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, బోనగిరి గంగాధర్, ప్రతాపాని పాండురంగయ్య, తల్లాడ విజయ్, చిదిరాల శరత్, ఎడ్ల శ్రీనివాస్, నీలం వెంకటేశ్వర్లు, గాంతి ఉపేందర్‌రెడ్డి, నిధిగొండ మధు, సోమ సుమతి, శ్రీకాంత్, బాలు, కృష్ణ, హతిరాం, వార్డు ఇన్‌చార్జులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

***కలిసికట్టుగా శంకర్‌నాయక్‌ను గెలిపిద్దాం***

కేసముద్రం: సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ నాయకుడు ఘనపారపు రమేశ్ అన్నారు. పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంటల పెట్టుబడికి రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నీరు విడుదల చేయడంతో సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని, కల్యాణలక్ష్మిని అందించి కొండంత అండగా నిలిచారన్నారు. మరో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ.400కు గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాదబీమా, ప్రతి మహిళకు నెలకు రూ.3వేలు అందిస్తారని తెలిపారు. రైతుబంధు రూ.16వేలు, ఆసరా పింఛన్లు రూ.5 వేలు అందిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెద్దగాని వెంకటేశ్వర్లు, అంబాల మురళి, బుర్ర అశోక్, దొమ్మటి శ్రావణ్, కదిర రవీందర్, పెద్దగాని రాము, గిరగాని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

***శంకర్‌నాయక్‌తోనే మానుకోట అభివృద్ధి***

ఇనుగుర్తి: మానుకోట అభివృద్ధి బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తోనే సాధ్యమని కేసముద్రం ఏఎంసీ డైరెక్టర్ జాటోత్ హరీశ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను ఓటర్లకు వివరించి ఓటు అభ్యర్థించారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, మోసపోతే గోస పడుతామని పేర్కొన్నారు. ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ దికొండ వెంకన్న, పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, సీనియర్ నాయకులు సట్ల భిక్షం, నవనందుల శ్రీను, పప్పుల వెంకన్న, బేతమల్ల మనోజ్ పాల్గొన్నారు.

***కాంగ్రెస్ నుంచి 13 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి..***

నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి శివారు వెంకటాపురానిక చెందిన సంద వెంకన్న, బుర్ర కర్ణాకర్‌రెడ్డితో పాటు 13 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మానుకోటను అభివృద్ధికి శంకర్‌నాయక్ అహర్నిషలు కృషి చేశారని, మళ్లీ గెలిపించి మానకోటపై గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని అధిష్టానం కంటికి రెప్పాలా కాపాడుకుంటుందన్నారు. రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



నెల్లికుదురు: కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వెంకట్‌రెడ్డి



ఇనుగుర్తి: మ్యానిఫెస్టోను అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న హరీశ్‌నాయక్, నాయకులు



కేసముద్రం: మహిళకు మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మెరుగైన సేవలందించాలి

- ***జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీష***
- ***తీగలవేణి పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ***

గూడూరు, నవంబర్17: మండల పరిధి తీగలవేణి గ్రామంలోని పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో అంబరీష శుక్రవారం తనిఖీ చేశారు. దవాఖాన రికార్డులను పరిశీలించి, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై వైద్యులు, సిబ్బందితో కలిసి సమీక్షించారు. ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి, వారు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అనంతరం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, డాక్టర్ రాంబాబు, సిబ్బంది రమేశ్, శానుబేగం, దాసు పాల్గొన్నారు.



గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న డీఎంహెచ్‌వో అంబరీష

## సర్కారు బడుల్లోనే మెరుగైన విద్య

***సౌకర్యాలను వినియోగించుకోవాలి : ఎంఈవో***

నెల్లికుదురు, నవంబర్ 17: సర్కారు బడుల్లో మెరుగైన విద్యాబోధన అందిస్తున్నారని, ఉచితంగా అందించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో గుగులోత్ రాము అన్నారు. శుక్రవారం నెల్లికుదురులోని ఎమ్మార్సీ కార్యాలయంలో పాఠశాలల హెచ్‌ఎంలకు రాగి జావ ప్యాకెట్లను అందించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం రాగి జావ, బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, నోట్ బుక్స్ తదితర ఎన్నో సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజాన్, సంజీవరావు, సీఆర్పీ డీరవి పాల్గొన్నారు.



రాగిజావ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఎంఈవో రాము

## ప్రతి ఓటరూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



ఓటరు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య కాపాలాదారుడేనని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గోకుల మల్లయ్య బజారాలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఓటు హక్కు విలువైనదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డేవిడ్, బాలల సంరక్షణ అధికారి నరేవ్, రమేశ్, వెంకటేశ్, అనిల్ పాల్గొన్నారు.

## 'తొలిమెట్టు'ను సమర్ధవంతంగా నిర్వహించాలి

కేసముద్రం, నవంబర్ 17: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కోట కనకయ్య అన్నారు. శుక్రవారం తొలిమెట్టు కార్యక్రమంపై హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి విద్యార్థులు కనీస, అభ్యసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడించడం, కీలక పదాలను గుర్తించడం,పఠన కృత్యాలు నిర్వహించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో ఉపాధ్యాయులు గోపాల శ్రీధర్, మధులిక, మాధురి, నాగనబోయిన వెంకటేశ్వర్లు, ఓమ సంతోష్, రాజేందర్, సత్యనారాయణ, లక్ష్మణమూర్తి, గోపాలరావు, సంధ్య, ప్రభాకర్, సుమలత, రాజు, శ్రీను, చక్రపాణి, నేరెళ్ల పద్మ పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నెల్లికుదురు, నవంబర్ 17: కోరంలేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా నెల్లికుదురు ఎంపీటీసీ వెన్నాకుల వాణి, చిన్న ముప్పారం ఎంపీటీసీ కదిర జగన్, శ్రీరామగిరి ఎంపీటీసీ మాత్రమే హాజరవడంతో కోరంలేక సమావేశాన్ని శనివారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో శేషాద్రి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రెహమాన్, సర్పంచులు రాజు, ఎంఈవో రాము, అధికారులు పాల్గొన్నారు.